## సామాజిక శ్వేతపత్రం విడుదల చేయాలి

ఉస్మానియా యూనివర్సిటీ, ఏప్రిల్ 11: తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు ఎంపీ టికెట్ ఇవ్వలేని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రగతిభవన్‌కు మహాత్మా పూలే పేరు ఎందుకు పెట్టారో చెప్పాలని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఎస్‌టీఎస్‌ఏ) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్ల అజయ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సామాజిక శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఎస్‌టీఎస్‌ఏ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల అజయ్ మాట్లాడుతూ.. ఆధునిక భారత సామాజిక వ్యవస్థలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తమ భానిసత్వాన్ని మొదటిసారిగా గుర్తు చేసిన మహనీయుడు పూలే అని కొనియాడారు.

ఆయన ఆశయాలకు అనుగుణంగా ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం పాటించడం లేదని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి ఎంపీ టికెట్ కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సామాజిక సమతూకాన్ని పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నాగేశ్వర్‌రావు, మనోజ్, సుమంత్, అంజి, సురేశ్, రమేశ్, మహేశ్, హరీశ్, నవీన్, మధు, వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## డబ్బులు డిమాండ్ చేసిన హిజ్రాకు రిమాండ్

బొల్లారం,ఏప్రిల్ 11:తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో లోతుకుంట సిగ్నల్ వద్ద దుకాణదారులను, వాహనదారుల నుంచి బలవంతంగా డబ్బులు డిమాండ్ చేస్తున్న ఓ హిజ్రాతో పాటు, మరో బాలుడిని తిరుమలగిరి పోలీసులు రిమాండ్‌కు తరలించారు.తిరుమలగిరి పోలీసుల కథనం ప్రకారం..లోతుకుంట సిగ్నల్స్ వద్ద గురువారం దుకాణదారుల నుంచి బలవంతంగా డబ్బులు డిమాండ్ చేయడంతో బాధితులు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు, 100 డయల్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు.
దీంతో రంగంలోకి దిగిన టాస్క్‌ఫోర్స్,తిరుమలగిరి పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని హిజ్రాను రిమాండ్‌కు, బాలుడిని జువైనెల్ హోమ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఫితర్

ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్, కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత



సనత్‌నగర్‌లో రంజాన్ సందర్భంగా ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



రసూల్‌పురాలో జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, మహేశ్వర్‌రెడ్డి, టీఎన్ శ్రీనివాస్‌లు తదితరులు



శుభాకాంక్షలు చెబుతున్న కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి



రంజాన్ సందర్భంగా చిలకలగూడలోని ముస్లిం ఇండ్ల వద్దకు వెళ్లి శుభాకాంక్షలు తెలుపుతున్న సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్, కార్పొరేటర్ హేమ

కంటోన్మెంట్/అమీర్‌పేట్/బన్సీలాల్‌పేట్/బొల్లారం, ఏప్రిల్ 11: మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా గురువారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని బాలంరాయి, రసూల్‌పురా, మారేడ్‌పల్లి, కార్ఖానా, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, బొల్లారం ప్రాంతాల్లోని దర్గాలు, మసీదుల వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డితో పాటు కంటోన్మెంట్ బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత, బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డిలతో సహా బోర్డు మాజీ సభ్యులు పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం మత పెద్దలు, పలువురు ముస్లిం సోదరులను మర్రి రాజశేఖర్ రెడ్డి ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బోర్డు మాజీ సభ్యురాలు అనితా ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టీఎన్ శ్రీనివాస్‌తో కలిసి రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నివేదిత ఆకాంక్షించారు.

### బోయిగూడలో సామూహిక ప్రార్థనలు

'ఈద్ ఉల్ ఫితర్' (రంజాన్) పర్వదినం సందర్భంగా గురువారం న్యూబోయిగూడలోని మస్జిద్-ఏ-ఖూబా అధ్యక్షుడు జిలానీ సాహెబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఇస్లామియా పాఠశాల మైదానంలో సామూహిక ప్రార్థనల్లో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు. అనంతరం బన్సీలాల్‌పేట్ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, నాగభూషణం, కుశాల్, అబ్బాస్, జాఫర్, ముకర్రమ్‌లకు 'ఈద్ ముబారక్' శుభాకాంక్షలు తెలిపారు. గాంధీనగర్ డివిజన్ ఏసీపీ మొగిలయ్య, ఇన్‌స్పెక్టర్ డి.రాజుల పర్యవేక్షణలో బందోబస్తు ఏర్పాటు చేశారు. బీఆర్‌ఎస్ నాయకుడు మహమ్మద్ అబ్బాస్ ఆధ్వర్యంలో షీర్ కుర్మా అందరికీ పంపిణీ చేశారు.

### సనత్‌నగర్‌లో రంజాన్ ప్రార్థనలు

సనత్‌నగర్‌లో రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనలు స్థానిక కార్మిక సంక్షేమ కేంద్రం మైదానంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఈ ప్రార్థనల్లో పాల్గొని పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు కొలను బాల్‌రెడ్డి, ఖలీల్‌బేగ్, ఫాజిల్ తదితరులు పాల్గొన్నారు.



బొల్లారంలో ప్రత్యేక ప్రార్థనల అనంతరం చిన్నారులు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటున్న దృశ్యం



చిలకలగూడలో ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్



కంటోన్మెంట్‌లో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గజ్జెల నాగేష్



కంటోన్మెంట్‌లో రంజాన్‌ను పురస్కరించుకుని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీగణేష్‌కు స్వీటు తినిపిస్తున్న ముస్లింలు

బొల్లారం రిసాల బజార్‌లోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు బోర్డు మాజీ సభ్యుడు లోక్‌నాథ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మత పెద్దలు మహమ్మద్ రాజా,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





బోయిగూడలో సామూహికంగా ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఏసీపీ మొగులయ్య

## బీసీని ముఖ్యమంత్రి చేసుకోవాలి

### అదే మన నినాదం కావాలి

### మహాత్మా జ్యోతిబాపూలే జయంతిలో వక్తలు




జయంతి ఉత్సవాల్లో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

ఖైరతాబాద్, ఏప్రిల్ 11: 'దేశంలోని అన్ని రాష్ట్రాల్లో బీసీలు ముఖ్యమంత్రులుగా పనిచేశారు.. కాని ఉమ్మడి రాష్ట్రంతో పాటు తెలంగాణలోనూ ఆ పదవికి నోచుకోలేదు.. ఇక బీసీ ముఖ్యమంత్రే మన నినాదం కావాలని' అని వక్తలు స్పష్టం చేశారు. ఖైరతాబాద్‌లోని విశ్వేశరయ్య భవన్ ఆడిటోరియంలో నిర్వహణ కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలంయాదవ్ అధ్యక్షతన పూలే జయంతి జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జాతీ య అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డాక్టర చిరంజీవులు, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేశ్‌చారి, తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్‌తో కలిసి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. మంత్రి పొన్నం మాట్లాడుతూ.. కాంగ్రె స్ పార్టీ జాతీయ మ్యానిఫెస్టోలోనే దేశంలో సమగ్ర కులగణన నిర్వహిస్తామని స్పష్టంగా పొందుపర్చిందన్నారు. ఇప్పటికే బీసీ కులగణన కోసం అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశామని, అందుకు రూ.150 కోట్లు వెచ్చిస్తూ జీవో జారీ చేశామని గుర్తుచేశారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.. పూలే విగ్రహాన్ని రాష్ట్ర రాజధానిలో ఏర్పాటు చేయాలని, ఐదెకరాల్లో బీసీ భవన్ నిర్మించాలన్నారు. నేతలు కుల్కచర్ల శ్రీనివాస్‌ముదిరాజ్, నవీన్‌యాదవ్, పల్లె లక్ష్మణ్‌గౌడ్, వేముల వెంకటేశం, శ్యామ్‌కుర్మ, మహేశ్‌యాదవ్, విక్రమ్‌గౌడ్, యాదగిరి, మణిమంజరి, కోల శ్రీనివాస్, ఈశ్వరమ్మ, శ్రీనివాస్‌గౌడ్, శంకర్ రజక, తారకేశ్వరి, నరేందర్, మున్నూరుకాపు సంఘం గ్రేటర్ అధ్యక్షుడు ఆర్వీ మహేందర్ పాల్గొన్నారు.

## మెజార్టీతో పద్మారావును గెలిపిస్తాం

### మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత



సికింద్రాబాద్,ఏప్రిల్11: సికింద్రాబాద్ పార్లమెంట్‌పై గులాబీ జెండాను ఎగరవేస్తామని మెట్టుగూడ కార్పొరేటర్ సునీత అన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావును మోండా మార్కెట్, టకారాబస్తీలోని ఆయన నివాసంలో గురువారం మెట్టుగూడ కార్పొరేటర్ సునీత డివిజన్ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావు గెలుపునకు మెట్టుగూడ నాయకులు,కార్యకర్తలందరం కలిసికట్టుగా పనిచేస్తామన్నారు.

# మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి జ్యోతిరావుపూలే

- పూలే చేసిన సేవలు నిరంతరం గుర్తుండిపోతాయి: ప్రొఫెసర్ రవీందర్



తార్నాకలో పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత

ఉస్మానియా యూనివర్సిటీ/ బన్సీలాల్‌పేట్, ఏప్రిల్ 11: మహాత్మా జ్యోతిరావుపూలే సామాజిక సాంస్కృతిక సంస్కరణలు, సాంఘిక సమానత్వాన్ని ప్రోత్సహించేందుకు చేసిన సేవలకుగాను ఆయన నిరంతరం గుర్తుండిపోతారని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ రవీందర్ అన్నారు. ఓయూలోని పూలే-అంబేద్కర్ సెంటర్ ఫర్ ఇంక్లూసివ్ అండ్ ఎంపవర్‌మెంట్ స్టడీస్‌లో బీసీ సెల్, మహాత్మా జ్యోతిబాపూలే రీసర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో పూలే జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఓయూ ఎస్సీ, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రీసర్చ్ సెంటర్, మహలఖా బాయి చందా సెంటర్ ఫర్ వుమెన్ స్టడీస్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శూద్రులు, ఇతర నిమ్న కులాల ప్రజలను ఐక్యం చేసేందుకు సత్యశోధక్ సమాజ్ అనే సంస్కరణ సమాజాన్ని స్థాపించారని గుర్తు చేశారు. సమాజంలో విద్య ప్రాముఖ్యతను గుర్తించి, దానిని ప్రపంచానికి చాటి చెప్పారని కొనియాడారు.

- మహాత్మా జ్యోతిబా పూలే రీసర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పూలే కేవలం శూద్రుల పక్షాన పోరాడడమే కాకుండా అగ్రవర్ణ వితంతువుల పునర్వివాహానికి సైతం కృషి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అర్జున్‌రావు, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీరాములు, నిజాం కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ భీమా, ప్రొఫెసర్లు సీహెచ్ శ్రీనివాస్, చంద్రునాయక్, రాములు, రాజేందర్, నర్సింహులు, అశోక్, కృష్ణకుమార్, సృజన, పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

### తార్నాక, బౌద్ధనగర్ డివిజన్లలో..

మహాత్మాజ్యోతిరావు పూలే జయంతిని తార్నాక, బౌద్ధనగర్ డివిజన్లు, ఉస్మానియా యూనివర్సిటీల్లో నిర్వహించారు. తార్నాక డివిజన్లోని లాలాపేట ఇసుక బావి వద్ద ఉన్న పూలే విగ్రహానికి నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతా శోభన్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్‌రెడ్డి, ప్రేమ్‌లాల్, రామ్‌లాల్, మహేశ్, ప్రవీణ్‌లాల్, కిశోర్, రవి, హరినాథ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

- బౌద్ధనగర్ డివిజన్ పార్సిగుట్టలో ఉన్న ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేశ్, నాయకులు డప్పు మల్లికార్జున్, బొర్ర భిక్షపతి, బైరపోగు శివ, గజ్జల రాజశేఖర్, తుమ్మల శివప్రసాద్, కొప్పుల సాయికుమార్, దేవేందర్, సూరారం సుజాత, చెండేటి వేణుగోపాల్, రఘు, డప్పు మహేశ్, మురళీధర్, నాని తదితరులు పాల్గొన్నారు.



పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రొఫెసర్లు



బన్సీలాల్‌పేట్‌లో జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

- ఉస్మానియా యూనివర్సిటీలో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేర్వేరుగా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.
- సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీ డివిజన్ నాయకుడు ఎన్.ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో బన్సీలాల్‌పేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్య శోధక్ సామాజిక సంస్థను స్థాపించిన జ్యోతిరావు పూలే విద్యకు ప్రాముఖ్యత కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు కే.లక్ష్మీపతి, రజాక్, కమల్‌కుమార్, నాగభూషణం, కుశాల్, అబ్బాస్, రంజిత్, వెంకటేశ్, బలరామ్, నర్సింగ్, చిన్న, విజయ్‌పాల్, శంకర్‌లు పాల్గొన్నారు.



పార్సిగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో పూలేకు అంజలి ఘటిస్తున్న నాయకులు



పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థి నాయకులు



జ్యోతిరావుపూలే ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్, బీసీ శక్తి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిట్ల నాగేష్ ముదిరాజ్‌ను పూలే ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం విశ్వేశ్వరయ్య భవన్‌లో పూలే కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో శాలువా కప్పి మెమొంటోతో సత్కరించారు.
– మారేడ్‌పల్లి

## మత్స్యకారుల అభివృద్ధికి కృషి

చిక్కడపల్లి, ఏప్రిల్ 11 : గంగపుత్ర చైతన్య సమితి తెలంగాణ ఆధ్వర్యంలో రాష్ట్ర పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్‌గా ఎన్నికైన మెట్టు సాయికుమార్‌కు గురువారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ.. మత్స్యకారుల సమస్యల పరిష్కారం, మత్స్యపరిశ్రమ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

**IN THE COURT OF THE HONBLE III ND ADDITIONAL JUNIOR CIVIL JUDGE CUM X ADDL M.M. MEDCHAL**
**At: Medchal**
**O.S.NO. 28 of 2024**
Between
Gaddam Prasadraju ...... Plaintiff.
AND
Dosadi Pravalika and two others ....... Defendants.
**Summons**
To
Esuri Padma Rao, S/o. Muthyalu, aged about 44 years, Occ: Business R/o. 6-4-183, Bolakpur, Secunderabad (defendant No.2)
Take Summon that the above – said plaintiff had filed suit for recovery of possession against you and two others, and above said suit was posted for your appearance. You hereby directed to appear in person or through your Counsel on 30-04-2024, at 10:30 A.M before the Hon'ble court, failing which the Hon'ble court will decide the matter in your absence and pass orders.
By court order.
**S. Yadagiri, Sattari Manoj,** Advocates,
Padmashree Enclave Kandalkoya (v),
Medchal Mandal and Dist.
Ph: 9502981108